

అమలాపురంలో డిఐజి పర్యటన

ప్రజాశక్తి-అమలాపురం

ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ శుక్రవారం అమలాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన రికార్డులను తనిఖీ చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ, ఎస్ఐ సిబ్బందితో మాట్లాడి తగుసూచనలు చేశారు. అనంతరం మహిళా పోలీసుల తో మాట్లాడారు. ఈ కార్యక్రమలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పి, అడిషనల్ ఎస్‌పి, డిఎస్‌పి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్లో ఏలూరు రేంజ్ డిఐజి అశోక్‌కుమార్

దళారుల వైపే రైతుల మొగ్గు

- రెండు రోజుల్లోనే నగదు చెల్లింపు
- రైస్ మిల్లర్ల ఇష్టానుసారంగా రేటులో కోత
- నిబంధనల'తో కొనుగోలు కేంద్రాలకు రైతులు దూరం

ప్రజాశక్తి-అమలాపురం

ప్రభుత్వ విధానాలతో రైతుల పరిస్థితి రోజురోజుకూ అత్యంత దయనీయంగా మారుతోంది. ఈ ఏడాది కూడా అకాల వర్షాలతో జిల్లాలో వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. చేలోనే పనలు తడిసిపోయాయి. కళ్లాల్లో ధాన్యం మొలకలు వచ్చింది. మిల్లర్లు కొనుగోలు చేయకపోవడంతో ఆయన కాడికి దళారులకు రైతులు అమ్ముకుంటున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్మితే రైతుకు మద్దతు ధర సైతం దక్కడం లేదు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పెట్టే నిబంధనలతో కొనుగోలు చేసే పరిస్థితి లేక రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మద్దతు ధర వస్తుందని ధాన్యం ప్రభుత్వానికి అమ్మితే 21 రోజులు కాదు కదా రోజులు గడిచినా ప్రభుత్వం రైతులకు సకాలంలో నగదు చెల్లించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం అమ్మిన నగదు సకాలంలో అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రభావం ఖరీఫ్ పంట పెట్టుబడికి కూడా ఇబ్బంది అవుతుంది. దీంతో అధిక మంది రైతులు దళారుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా కనీస మద్దతు ధరను కూడా వారు పొందలేకపోతున్నారు.

6.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1,71,721 ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. ఇప్పటివరకు1,42,000 ఎకరాల్లో అంటే 83 శాతం వరి సాగు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. జిల్లా మొత్తంలో 6 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకూ ఆర్‌బికెల ద్వారా 1.09లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. బయట దళారులు రైతుల వద్ద నుంచి 1.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారని అంచనా. కాని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 3 లక్షల మెట్రిక్ టన్నులే కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.



ధాన్యం బస్తాలు పట్టుబడి పడుతున్న రైతులు

ఆర్‌బికెలో 21 రోజులు తర్వాతనే నగదు జమ

జిల్లాలో 389 ఆర్‌బికె కేంద్రాల ద్వారా ప్రభుత్వాన్ని కొనుగోలు చేస్తుంది. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మితే 21 రోజులు పూర్తి అయితే గాని ఖాతాలో డబ్బులు జమ కావు. అదే దళారికి అమ్మితే రెండు రోజుల్లోనే నగదు చెల్లించడంతో రైతులు బస్తాకు రూ.100 నుంచి రూ.150 తగ్గినా దళారులకే అమ్మడానికి మొగ్గుచూపుతున్నారు. రైతు కష్టపడి ఆర్‌బికె కేంద్రం ద్వారా ధాన్యం అమ్మిన రైస్ మిల్లుకు తరలించిన తరువాత మిల్లర్లు నాణ్యత లోపం పేరుతో బస్తాకు 4 నుంచి 5 కిలోలు తరుగు వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా ధాన్యం తేమ శాతం సరిగా లేదు ధాన్యం నుంచి వచ్చే బియ్యంలో నూక శాతం అధికంగా ఉంది అని మరింత రేటు కోసేస్తున్నారు. ఈ ఇబ్బందుల కంటే దళారికి దాన్యం అమ్ముకోవడమే ఉత్తమమని రైతులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఎ గ్రేడ్ ధాన్యం 75 కిలోల బస్తా రూ.1540, సాధారణ రకం 75 కేజీలు బస్తా రూ.1530 రావాలి. కానీ రూ.1250 నుంచి రూ.1300, రూ.1350 మధ్య లోనే రైతుల నుంచి దళారులు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.

ప్రభుత్వ నిబంధనలు ఇలా

రైతులు పండించిన ధాన్యంలో మట్టి, రాళ్లు, చెత్త,పొల్లు వంటివి ఒక శాతం మించకుండా ఉండాలి. రంగు మారిన, మొలకెత్తిన, పురుగులు పట్టిన ధాన్యం 5 శాతం మించకూడదు. సంబంధిత రైతులు తప్పనిసరిగా ఇ-క్రాప్ నమోదు చేయించుకోవాలి. వీటిలో ఏ ఒక్కటి లేకపోయినా కొనుగోలుకు చేయడానికి వీలులేదు.

అధికారులు ఏం చెబుతున్నారంటే..

రైతు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రం ద్వారానే ధాన్యం కొనుగోళ్లు చేస్తామని అధికారులు చెబుతున్నారు. రైతులు దళారులు మధ్యవర్తుల చేతిలో మోసపోకుండా నేరుగా రైతు భరోసా కేంద్రం సంప్రదించి పండించిన పంటకు మద్దతు ధర పొందాలని తెలుపుతున్నారు. ధాన్యం అమ్మిన 21 రోజులలోపు లో రైతు ఖాతాలో ప్రభుత్వం నగదు జమ చేస్తుందని వారు తెలిపారు.

గ్రామాల్లో పూడిక తీత పనులు

ప్రజాశక్తి-మండపేట

కొద్దిరోజుల నుంచి మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. మేజర్ పంచాయతీలు ఏడిద, ద్వారపూడి, కేశవరం, ఇప్పనపాడు గ్రామాలలో చెరువు పూడికతీత పనులు మిగిలిన పంచాయతీల్లో ఫీల్డ్ కెనాల్ పనులు జరుగుతున్నాయి. పని ప్రదేశాల్లో మొక్కుబడిగా టెంట్లు వేస్తూ ఉండడంతో కూలీలు ఎండ తాపానికి తాళలేక చెట్ల నీడలో సేద తీరుతున్నారు. ఇళ్లకు నుంచి పని ప్రదేశాలకు వెళ్లేందుకు ఆటోలు, బస్సులను ఆశ్రయిస్తున్నామని కూలీ లు అంటున్నారు. ఎండ వేడిమి కారణంగా తెచ్చుకున్న మంచినీళ్లు ఆవిరైపోతున్నాయన్నారు.

చెట్ల నీడలో సేదతీరుతున్న కూలీలు

ఇప్పనపాడు శివారు గంగయ్య చెరువులో పూడికతీత పనులను అదే గ్రామానికి చెందిన 50 మంది ఉపాధి కూలీలు చేస్తున్నారు. పని ప్రదేశంలో మొక్కుబడిగా టెంట్ వేశారు. చాలకపోవడంతో చెట్టు నీడలోనే కూలీలు సేద తీరుతున్నారు. ఒకటే పని చేస్తున్నప్పటికీ వేతనాల్లో వ్యత్యాసం ఉంటుందని పలువురు కూలీలు చెబుతున్నారు. నాలుగు వారాలుగా కూలి డబ్బులు ఇవ్వలేదన్నారు. కూలీల హాజరుకు సంబంధించి ఫొటో అప్లోడ్, నెట్వర్క్ తదితర సమస్యల నేపథ్యంలోనే కూలీలు వేతనాల మధ్య వ్యత్యాసం వస్తుందని పలువురు అంటున్నారు. ఇంటి నుంచి పని ప్రదేశం సుమారు రెండు కి.మీ మేర దూరం కావడంతో ఆటోలు, బస్సులను ఆశ్రయిస్తున్నామని ఈ నేపథ్యంలో రూ.20 రవాణా ఖర్చులు అవుతున్నాయని కూలీలు చెబుతున్నారు.



ఇప్పనపాడు చెరువు పూడికతత పనుల్లో ఉపాధి కూలీలు



ఇప్పనపాడులో చెట్టు నీడలో సేద తీరుతున్న కూలీలు

2వ రోజూ కొనసాగిన లారీ వర్కర్ల సమ్మె

ప్రజాశక్తి-రామచంద్రపురం

వేతనాల పెంపు కోసం చేస్తున్న క్వారీ లారీ వర్కర్స్ సమ్మె రెండో రోజు కొనసాగింది. యాజమాన్యం ఉదయం 10 గంటలకు చర్చలు అని చెప్పి చర్చలకు రాకుండా కార్మికులను రెచ్చగొట్టే విధంగాపోటీకార్మికులను తీసుకువచ్చి లారీలను తిప్పే ప్రయత్నం చేశారు. అయితే సమ్మెలో ఉన్న వర్కర్స్ పోటీగా వచ్చిన డ్రైవర్లకు, క్లీనర్లకు తాము సమ్మె ఎందుకు చేస్తున్నాము వివరించారు. దీంతో పోటీగా వచ్చిన డ్రైవర్లు మీరు చేస్తున్నది న్యాయబద్ధమైనది అని డ్యూటీ చేయమని దిగి వెళ్లిపోయారని సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా యాజమాన్యం మొండివైఖరిని విడనాడి చర్చలకు రావాలన్నారు. సమ్మె శాంతియుతంగా చేస్తుంటేయాజమాన్యంలో కొందరు సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అనేక ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. యూనియన్ జనరల్ సెక్రటరీ నాగరాజు మాట్లాడుతూ తాము 24 గంటలు డ్యూటీ చేస్తామని తమకు జీతాలు పెంచమంటే మొండిగా వ్యవహరించడం అన్యాయమన్నారు. ఈ సమ్మెలో యూనియన్ ప్రెసిడెంట్ సతీష్, వైస్ ప్రెసిడెంట్ శంకరచౌదరి, కార్యదర్శి దొరబాబు, అజయ్, శ్రీను లారీ డ్రైవర్లు క్లీనర్లు వర్కర్లు పాల్గొన్నారు



సమ్మెలో పాల్గొన్న యూనియన్ నాయకులు తదితరులు

ధాన్యం కొనుగోలులో అలసత్వం

ఆర్‌బికె వద్ద రైతుల నిరసన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వ్యవ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలులో అలసత్వం వహిస్తున్నారంటూ మండలంలోని వసంతవాడ గ్రామ రైతులు రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. వరి నూర్పిడి చేసి 20 రోజులు కావస్తున్న నేటికీ గోనెసంచులు లేకపోవడంతో ధాన్యం కళ్లాల్లోనే ఉండే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికే బస్తాల్లోకి పట్టిన ధాన్యం మిల్లులకు తరలించడం లేదంటూ రవాణా సౌకర్యం కల్పించాలంటూవారు ఆందోళన వ్యక్తం చేశారు ఈ విషయాన్ని మెర్లపాలెం గ్రామంలో గడపగడప కార్యక్రమంలో ఉన్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి దష్టికి తీసుకెళ్లడంతో ఆయన అక్కడికి చేరుకొని రైతులతో చర్చించారు రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కొత్తపేట ఆర్‌డిఒ ముక్కంటి, తహశీల్దార్ డివిఎస్.అనిల్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నూక శాతం పేరుతో బస్తా ధాన్యానికి కేజీ నుంచి నాలుగు కేజీల వరకు తగ్గిస్తున్నారని అన్నారు. రైతు భరోసా కేంద్రంలో ధాన్యం తేమశాతం 18 వస్తే రైస్ మిల్లు దగ్గర 14 వస్తుందని దీంతో ధాన్యం పూర్తిగా డ్రై అయిందన్నారు. నూక శాతం పేరుతో బస్తాకి ఐదు కేజీల వరకు తగ్గిస్తున్నారు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంతో నష్టాల బారిన పడుతున్నామని మాకు న్యాయం చేయాలంటూ ఎంఎల్ఎ దృష్టికి తీసుకువచ్చారు.

రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవంటూ ఎంఎల్ఎ వ్యవసాయ అధికారులు హెచ్చరించారు. మీకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానంటూ మిల్లర్లు ఏమైనా ఇబ్బంది పెడితే తన దష్టి తీసుకురావాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాతి బుజ్జి మండల వ్యవసాయ అధికారి పట్టాభి రామయ్య ఆర్ఐ భవాని తదితరులు పాల్గొన్నారు



తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన చేస్తున్న రైతులు

సాగు, తాగునీరు అందక ఇబ్బందులు

ప్రజాశక్తి-కొత్తపేట

నియోజకవర్గంలో అని గ్రామాల్లో మౌలిక వసతులు లేక. సాగునీరు, తాగు నీరు అందక రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు.బండారు సత్యానందరావు అన్నారు. గురువుగారు ఆయన స్వగహం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారులు సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కాలువలు తూడు, గుర్రపుడెక్కతో నిండిపోయాయన్నారు. విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. వైద్యశాలలలో సిబ్బంది కొరత ఎదుర్కొంటున్నారు.. విద్యాలయాల్లో నాడు నేడు పేరుతో ఒకటి రెండు చోట్ల పాఠశాలను ఆధునికీకరణ చేసింది తప్ప, మిగిలిన పాఠశాలలో కనీస వసతులు గురించి పట్టించుకున్నది లేదన్నారు. గ్రామాల్లో రహదారులు గోతులమయంగా ఉన్నాయన్నారు. డ్రెయినేజీ సౌకర్యం అంతంత మాత్రమే ఉండటంతో మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తోందన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెయస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో హౌసింగ్, రీ సర్వే, నేషనల్ హైవే అథారిటీ ఇండియా కోసం భూ సేకరణ, టూరిజం కార్పొరేషన్‌కు సంబంధించిన భూ సమస్యలు, పాడి అభివృద్ధి తదితర అంశాలపై గురువారం సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కి అమలాపురం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జెసి ధ్యాన్‌చంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తి బాబు వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో విద్యుత్ అంతరాయం లేకుండా గహ వినియోగం కోసం విద్యుత్ లభ్యతను పెంచేలా సంబంధిత కార్యదర్శులకు సూచించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రాష్ట్ర ముఖ్య కార్యదర్శిని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ జిల్లాలో గహ నిర్మాణాలకి సంబంధించి స్టేజ్ కన్వర్షన్స్ మీద ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. జగనన్న హౌసింగ్ లేఅవుట్లల్లో ఇప్పటికే పూర్తయిన గహాలకు విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న లేఔట్లలో జల జీవన్ మిషన్ పథకం కింద కుళాయి కనెక్షన్స్ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైఎస్ఆర్ జగనన్న లే అవుట్లల్లో గహ వ్యర్థ జలాలు కోసం మేజిక్ సోక్ పిట్స్(ఇంకుడు గుంతలు) నిర్మించేలా చూడాలని అన్నారు. ఈ సంవత్సరానికి జిల్లాలో అదనంగా 750 హెక్టార్లలో తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా హార్టికల్చర్ అధికారులు జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించి, జిల్లాలోని మెరక ప్రాంతాలలో మైక్రో ఇరిగేషన్ ద్వారా తోటల పెంపకం పై దష్టి పెట్టాలన్నారు. చేయూత లబ్ధిదారులు పాడి పశువులను కొనుగోలు చేసేలా ప్రోత్సహించాలని తద్వారా జగనన్న పాల వెల్లువ కార్యక్రమం ద్వారా వారి ఆర్థిక పరిపుష్టికి దోహదపడాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమం లో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శివ శంకర్ ప్రసాద్, ఎడి సర్వే గోపాల కష్ణ, డ్వామా పీడీ మధుసూధన్, జియస్‌డబ్ల్యూయస్ నోడల్ ఆఫీసర్ భీమేశ్వర, జేడీ అగ్రికల్చర్ కాకి నాగేశ్వర రావు, జేడీ ఫిషరీస్, వివిధ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి తదితరులు

సుప్రీం కోర్టు నిర్ణయంపై ఈడబ్ల్యూఎస్ జెఎసి హర్షం

ప్రజాశక్తి-కొత్తపేట

బిఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయంను రాష్ట్ర ఇడబ్ల్యూఎస్ జెఎసి అధ్యక్షులు భావన నరేష్ చంద్ర హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థల్లో ప్రవేశాలు,ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలకు కేంద్ర ప్రభుత్వం 2019లో 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. అయితే ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లపై 2022 నవంబర్ 7న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 103వ రాజ్యాంగ సవరణ చెల్లుబాటును సమర్థించిం దన్నారు. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును పున్లసమీక్షించాలని కోరుతూ కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారన్నారు.గతంలో ఇచ్చిన తీర్పుపై పున్లసమీక్ష జరపడానికి ఎలాంటి ప్రాతిపదిక కనిపించడం లేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం స్పష్టం చేసిందన్నారు. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పరిరక్షణకు న్యాయనిపుణులతో కృషి చేయాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను తాము అనేక సందర్భాల్లో కోరామని నరేష్ చంద్ర వివరించారు. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పుపై జెఎసి నేతలు పోశింశెట్టి సాయి, బెల్లంకొండ వశిష్ఠ శర్మ, యిమ్మిడి పళ్ళంరాజు, కంచుస్తంభం సతీష్ హర్షం వ్యక్తం చేశారు.



నిత్యావసరాలు అందజేస్తున్న సభ్యులు

అగ్ని ప్రమాద బాధితునికి రెడ్ క్రాస్ సాయం

ప్రజాశక్తి-రాజోలు

అగ్ని ప్రమాద బాధితునికి గురువారం రెడ్ క్రాస్ సంస్థ సాయం అందజేసింది. మలికిపురం మండలం తూర్పుపాలెం గ్రామంలో ఇటీవల కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల గంధం సాంబశివరావు ఇల్లు కోల్పోయాడు. ఈ సందర్భంగా బాధితునికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచనలతో ఛైర్మన్ కెఎస్ నారాయణ పర్యవేక్షణలో రెడ్ క్రాస్ సొసైటీ రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త జంపన బుజ్జిరాజు చేతులమీదుగా ఒక బరకం (టార్పాలిన్), వంట సామగ్రి, ఐజెనిక్ కిట్, నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు మధురాజు, బోనం రాజు, జీవిత కాల సభ్యులు ప తాడి సహదేవ్ ,ఓరుగిటి బాలరాజు, వీరా కష్ణ, రెడ్ క్రాస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

కూలర్ బహూకరణ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వేసవి దృష్ట్యా లొల్ల గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తుల దాహార్తి తీర్చేందుకు సర్పంచ్ కాయలు జగన్నాథం వారి తండ్రి పేరు మీద మంచినీటి కూలర్ బహూకరించారు దీనిని గురువారం గ్రామ టిడిపి అధ్యక్షులు మేడిది సత్తిబాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. అలాగే వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు చల్లటి తాగునీరు అందించేందుకు దేవాలయం ఆవరణలోరెండు కూలర్లను ఆయన ఏర్పాటు చేశారు

కార్టూన్'నిజం'



ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని గ్రామాలలో జగనన్న కాలనీలో చేపడుతున్న హౌసింగ్ నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఎంపిడిఓ నాతి బుజ్జి సచివాలయ ఇంజినీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో మాట్లాడుతూ హౌసింగ్ నిర్మాణాలను వేగవంతం చేయడంతో నాడు నేడు స్కూల్ పనులు స్కూల్ ప్రారంభం అయ్యేలోపు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశములో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో తప్పని అవస్థలు

ప్రజాశక్తి-రావులపాలెం

ఒకపక్క భానుడి భగభగలతో మరోపక్క గంటల తరబడి విద్యుత్ కోతలు విధించడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. వారం రోజులుగా అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. భానుడి ప్రతాపానికి తట్టుకోలేక పది దాటితే ప్రజలు రోడ్లమీదకు రాలేని పరిస్థితి. ఈ తరుణంలో గంటలు గంటలు విద్యుత్ కోత కారణంగా ప్రజలు ఇళ్ళలో ఉండలేక అల్లాడిపోతున్నారు. ఒకపక్క అధికారులు ఎటువంటి విద్యుత్ కోతలు లేవని, సాంకేతిక లోపం అని చెబుతున్నా, పగలు రాత్రి అని లేకుండా గత వారం రోజులుగా నిరంతరం గంటలు తరబడి విద్యుత్ కోత ఏర్పడడంతో ఉక్కబోతతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ అప్రకటిత విద్యుత్ కోతలు కారణంగా వ్యాపారులు సైతం తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు మండలాల్లో ఈ విద్యుత్ కోతల కారణంగా అన్ని రంగాలలోని ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గుండెపోటుతో వార్డు సభ్యుని మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని తోటపేట గ్రామపంచాయతీకి చెందిన రెండవ వార్డు సభ్యుడు అల్లం వెంకటరమణ (42) అలియాస్ శ్రీను గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.. ఆయన గ్రామ వైసిపి కన్వీనర్ గా కొన సాగుతున్నారు. వెంకటరమణ మృతికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, పలువురు గ్రామస్తులు సంతాపం తెలిపారు.



అల్లం వెంకటరమణ(ఫైల్)



పోలీస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న డిఎస్‌పి ప్రసాద్

ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని రామచంద్రపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ అన్నారు. ఆయన గురువారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను, సిఐ కార్యాలయాన్ని పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో సిఐ దుర్గారావు, ఎస్ఐ డి.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండల పరిధి చిన్న తాత పూడి వద్ద నూతనంగా నిర్మించనున్న కాలిబాట వం తెన నిర్మాణ పనులను పంచాయతీ రాజ్ డిఇఇ రామ్ నారాయణ గురువారం పరిశీలించారు. వంతెన నిర్మాణానికి మార్కింగ్ పనులను పరివేక్షించారు. మండల పరిషత్ నిధులు రూ.20 లక్షల వ్యయంతో పనులు చేపట్టినట్లు ఎఇ డివి.రాఘవులు తెలిపారు. ఏటిగట్టు నుంచి గ్రామానికి అనుసంధానం చేస్తూ కోటిపల్లి కాలువ పై నిర్మిస్తున్న ఈ కాలిబాట వంతెన గ్రామస్తులకు ఎంతో ప్రయోజకరంగా ఉంటుందన్నారు. నిధులు మంజూరు చేయించిన ఎంఎల్‌సి తోట త్రిమూర్తులకు గ్రామ సర్పంచ్ గూటం శ్రావణి కతజ్ఞతలు తెలిపారు. ఎంపిటిసి సభ్యురాలు జి.వెంకటలక్ష్మి , వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు గూటం సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.




పనులను పరిశీలిస్తున్న డిఇఇరామ్ నారాయణ

పలుచోట్ల ఉచిత వైద్యశిబిరాలు

ప్రజాశక్తి -యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల గురువారం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వివిధరకాల వైద్యపరీక్షలు నిర్వహించారు.

మండపేట రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 20 వార్డులో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో 45 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 25 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించిన వారికి ఐ డ్రాప్స్, మిగిలిన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కొమ్ము రాంబాబు మాట్లాడుతూ వార్డు ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న నేత్ర వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ ఎస్.సత్యనారాయణ, ఎఎంసి డైరెక్టర్ షేక్ మస్తాన్, సచివాలయ కన్వీనర్ పేరూరి మాధవి, కాలనీ గహ సారథులు కొమ్మోజు నాగేశ్వరరావు, అడపా సాయి, మోర్తా లక్ష్మీ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** తాతపూడి గ్రామంలో అంగర పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ డి.రత్నకుమారి, డాక్టర్ అనూష ప్రియాంక ఆధ్వర్యంలో గురువారం 120 మందికి ఉచిత వైద్య సేవలు అందజేశారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ అనూజ ప్రియాంక మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలను, షుగర్ పెషంట్లను, వృద్ధులకు శస్త్ర చికిత్సలు నిర్వహించామన్నారు. లేవలేని స్థితిలో ఉన్న వారి ఇంటికి వెళ్లి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అంద జేయనున్నట్లు తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, సూపర్‌వైజర్లు పి.సురేష్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మండపేట 20వ వార్డులో నేత్ర వైద్య శిబిరం

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-మండపేట

వేసవి సందర్భంగా పట్టణానికి చెందిన గ్యాస్బయ్ ప్రసాద్ తనస్నేహితులతో కలిసి గురువారం కెపి.రోడ్డులో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. గాడేపల్లి రాఘవేంద్ర భట్టాచార్య 15 లీటర్ల పెరుగు అందజేశారు. 60 లీటర్ల మజ్జిగ చేసి ఉప్పు, కొత్తిమీర, కరివేపాకు వంటి పలు సుగంధద్రవ్యాలు కలిపి ఎంతో రుచికరంగా చేసి బాటసారులకు అందజేశారు. కార్యక్రమంలో కుమరన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల కేంద్రం పరిధిలోని 33/11కెవి మురమళ్ల, ఐ.పోలవరం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం, లైన్ ట్రీ కటింగ్ శుక్రవారం అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేయనున్నట్లు అమలాపురం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మోకా రవికుమార్ గురువారం తెలిపారు. జి.వేమవరం, ఐ.పోలవరం,గుత్తెనదీవి, టి.కొత్తపల్లి, ఎదుర్లంక,పాతఇంజరం, కేశన కుర్రు, తిళ్ళకుప్ప, జిమూలపాలెం, గోగుల్లంక, మురమళ్ళ, కొమరగిరి, పశువులంక గ్రామాలకు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

వరి కోతలు పూర్తి

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండలంలోని 14గ్రామ పంచాయతీ పరిధిలో వరి కోతలు పూర్తియ్యాయని మండల వ్యవసాయ శాఖాధికారి ఎం.వాణి తెలిపారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో 8,032 ఎకరాల్లో అధిక శాతం బొండాలు రకం సాగు చేశారని తెలిపారు. 95శాతం మంది రైతులు వరి కోతలు యంత్రాలు ఉప యోగించారని తెలిపారు. 50 నుంచి 60 వరకు బొండాలు, 50 నుంచి 52వరకు సన్నా లు క్వింటా బస్తాలు దిగుబడి వచ్చాయ న్నా రు. యంత్రాలు ఉపయోగించడం వల్ల పశువులకు ఉపయోగించే గడ్డి వృథా అవుతోందన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-కాజులూరు

అప్పుల బాధ తాళలేక పురుగు మందు తాగిన కౌలు రైతు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. స్థానికులు కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం కౌలు రైతు గుండుపల్లి ఆంజనేయులు(42) 20 సంవత్సరాలుగా కౌలుకు వ్యవసాయం సాగు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గత ఐదు సంవత్సరాలుగా నష్టాల బారిన పడ్డాడు. 7 లక్షల వరకు అప్పులు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల కాలంలో అప్పులు ఇచ్చిన వారి నుండి తీవ్ర ఒత్తిడి పెరగడంతో బుధవారం మధ్యాహ్నం కూల్ డ్రింకులో పురుగులు ముందు కలుపుకొని తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గురువారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మతి చెందాడు. మతుడు ఆంజనేయులుకు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. మతుని కుటుంబాన్ని జిల్లా కౌలు రైతుల సంఘం కార్యదర్శి వల్లు రాజబాబు పరామర్శించారు. ప్రభుత్వం ఆంజనేయులు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి-గండేపల్లి

రోడ్డు ప్రమాదంలో గురువారం మహిళకు గాయాలయ్యాయి. వివరాలు ఇవి.. గండేపల్లి మండలం కె.గోపాలపురం గ్రామానికి చెందిన ఈరేటి మంగమ్మ, ఆమె భర్త శ్రీను మోటార్ సైకిల్ పై జగ్గంపేట వైపునకు వెళుతున్నారు. వారు మల్లేపల్లి గ్రామశివారు వద్దకు వచ్చేసరికి జగ్గంపేట వైపు వెళుతున్న సమయంలో లారీ డ్రైవర్ వేగంగా వచ్చి వీరి బైక్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై ఉన్న తీవ్ర గాయమైంది ఆమె కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లుగా వచ్చిన ఫిర్యాదు పై గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు



అదుపులోనికి తీసుకున్న నిందితులతో గండేపల్లి పోలీసులు

గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి-గండేపల్లి

ఏజెన్సీ ప్రాంతం చింతపల్లి నుంచి బాపట్లకు రెండు మోటార్ సైకిల్ పై 21 కేజీల గంజాయిని తరలిస్తున్న నలుగురు వ్యక్తులను గురువారం గండేపల్లి వద్ద పోలీసులు అరెస్ట్‌చేశారు. వివరాలు ఇవి.. గండేపల్లి గ్రామ శివారులో పోలీసులు వాహనాలు తనిఖీ చేసిన సమయంలో నలుగురు వ్యక్తుల్ని అదుపులో తీసు కున్నారు. ఎస్ఐ గణేష్ కుమార్, సిఐ సూర్య అప్పారావు ఆధ్వర్యంలో నలుగురు వ్యక్తులను విచారణ చేశారు. రూ.రెండు లక్షల విలువైన గంజాయిని రెండు మోటార్ సైకిళ్లపై నలుగురు వ్యక్తులు తీసుకువెళుతున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి సుమారు రూ.రెండు లక్షల విలువ చేసే గంజాయి 3 సెల్ ఫోన్లు రెండు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు జగ్గంపేట సిఐ తెలిపారు.



ఇసుక అక్రమ రవాణా

ఇసుక అక్రమ రవాణా

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని పోతవరం, పోతునీడుపాలెం, కవులూరు, నబీపేట, అనంతపల్లి, గ్రామాల వెంబడి ఉన్న ఎర్ర కాలువ నుండి అక్రమార్కులు ఇసుకను తవ్వి తరలిస్తున్నా అధికారులు కన్నెత్తి చూడడం లేదని పలువురు అంటున్నారు. రోజుకు మండలవ్యాప్తంగా సుమారు 70 నుంచి 80 ట్రాక్టర్ల వరకు ఇసుకను తవ్వి తరలిస్తున్నారు. గ్రామాల్లో ఇల్లు కట్టుకునే వారికి చేరడంత ఇసుక కరువైపోగా పక్క మండలాల్లోని గ్రామాలకు స్థానికంగా ఉన్న ఎర్రకాలు నుండి ఇసుక తరలిపోతోంది. ఇసుక తరలించేందుకు ప్రభుత్వం నుండి ఏ విధమైన పర్మిషన్లు లేనప్పటికీ రాత్రీ పగలూ తేడా లేకుండా అక్రమార్కులు ఇసుకను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఎదురుపడిన వారికి ఎంతో కొంత చేతులు తడిపి రోజుకు రూ.వేలకు వేలు కూడ పెడుతున్నారు. ఒక ట్రక్కు ఇసుక నాలుగు వేల నుంచి డిమాండ్ ను బట్టి ఐదువేల వరకు అమ్ముతున్నారు ఈ విధంగా ఒక్కో ట్రాక్టర్ యజమాని రోజుకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు సంపాదిస్తున్నారు. గతంలో పోలీసు అధికారులు రెవెన్యూ అధికారులు ఇసుక ట్రాక్టర్ కనిపిస్తే కేసు రాసేవారు ప్రస్తుతం పట్టపగలే వారి కళ్ళముందే ఇసుక ట్రాక్టర్లు వెళుతున్న పట్టించుకోవడంలేదని ప్రజల్లో విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా దారులను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆదివాసీ సదస్సు జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - సీతానగరం

విశాఖలో ఈ నెల 21న జరిగే అఖిల భారత ఆదివాసీ సదస్సును జయప్రదం చేయాలని రైతుకూలీ సంగం జిల్లా కార్యదర్శి పల్ల వెంకటనాయుడు పిలుపునిచ్చారు. గురువారం చీపురుపల్లిలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను అభివృద్ధి పేరుతో అడవి నుంచి గెంటేసే కుట్ర చేస్తున్నాయన్నారు. వాటికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. బిజెపి- ఆర్ఎస్ఎస్ కూటమి ఆదివాసి చట్టాలను సవరణల పేరుతో మార్పు చేసి బడా కార్పొరేట్ కంపెనీలకు అటవీ సంపదను ధారాదత్తం చేస్తుందన్నారు.

కేబుల్ ఆపరేటర్లతో కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి - యానాం



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

యానాం నియోజకవర్గంలో ఉన్న కేబుల్ ఆపరేటర్లతో మున్సిపల్ కమిషనర్ గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు యానాం మునిపల్ కమిషనర్ గోయల్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎస్ఒ డివిరాజుతో పాటు స్కైవిజన్ కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గోయల్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సదర్భంగా ఎంఎస్ఒ డివిరాజు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్ వన్ టాక్స్ పేరుతో తీసుకువచ్చిన జిఎస్‌టి అనంతరం దేశంలో ఎక్కడా వినోదపన్నును వసులు చేయడం లేదని అప్పటినుండే టాక్స్ నిలుపుదల చేసినట్టు చెప్పారు. తాను ఇప్పటికి మున్సిపాలిటికి సహకరించేందుకు సిద్ధంగానే ఉన్నని అయితే కొందరు ఉద్యోగులు తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. నెట్‌వర్క్ పూర్తిగా డిజిటల్ అని దీనికి సంబంధించిన యాప్ మున్సిపాలిటికి ఇస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజన్ ఖండపల్లి రామకృష్ణ, ఎఇ మేడిశెట్టి రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యాపురం బ్యాంకు వద్ద మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎంపీ భరత్

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రధాన శాఖ ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ చేతుల మీదుగా మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని, ఇలాంటి సమయంలో ప్రజలు, బాటసారులు, ఖాతాదారుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ, తాగునీరు పంపిణీ చేస్తున్న బ్యాంకు పాలకవర్గం సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ గిరజాల రామకృష్ణతులసి, గిరజాల వీర్రాజు, డైరెక్టర్లు మజ్జి నూకరత్నం, మార్గాని సురేష్, నక్కెళ్ల బాబూరావు, యర్రా ప్రసాద్, పెంకే సురేష్, పతివాడ రమేష్ బాబు, రాయుడు గణేష్, వీణమ్ వెంకటేశ్వరరావు, గొర్రిపాటి లీలా గంగాధరరావు, బ్యాంకు కార్యదర్శి కొండేటి స్వరాజ్యలక్ష్మి, వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, నాయకులు మజ్జి అప్పారావు, టికె.విశ్వేశ్వరరెడ్డి, ఎన్‌వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పెట్రోల్ బంకులపై పలువురి ఫిర్యాదుల నేపథ్యంలో జెసి ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం నగరంలో పలు పెట్రోల్ బంకుల్లో తనిఖీ చేపడుతున్నట్లు డిస్ట్రిక్ట్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు తెలిపారు. గురువారం జిల్లా లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ శామ్యూల్ రాజు, మండల సప్లయిస్ ఆఫీసర్ ప్రభాకర్‌తో కలిసి నగరంలోని పలు పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ పెట్రోల్ బంకులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజలకు గాలి, నీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు ఉచితంగా అందించాలన్నారు. బంకు సిబ్బంది వినియోగదారులకు అసౌకర్యం కలిగించకుండా, గౌరవంతో మెలగాలన్నారు. శామ్యూల్‌రాజు మాట్లాడుతూ పెట్రోల్ కొలతల విషయంలో కచ్చితంగా మీటర్లు ఉండాలని, దేశవ్యాప్తంగా అన్ని బంకుల్లో ఆధునిక టెక్నాలజీ ద్వారా మీటర్లు అమర్చబడ్డాయని, వినియోగదారులు అపోహలు నమ్మొద్దన్నారు. తనిఖీల్లో ఎక్కడా తేడా రాలేదన్నారు. ఫిర్యాదులు వస్తే కచ్చితంగా తనిఖీ చేసి చర్యలు చేపడతామన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న చింతా శివ

ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - యానాం

తాళ్ళరేవు బైపాస్ రోడ్ లో ఇటీవల ప్రైవేటు బస్సు ఆటోను ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు, క్షతగాత్రులకు యానాంకు చెందిన చింతా శివ ఆర్థిక సాయం అందించారు. రూ.10 వేలు చొప్పున అందచేశారు. చింతా గణేష్ సమకూర్చిన ఈ మొత్తాన్ని ఆయన సోదరుడు శివ బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు. కాకినాడలోని ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను శివ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మంచాల జిమ్మి, నిమ్మకాయల శ్రీనివాస్, చింతం అజయ్‌కుమార్, ఏరుబండి స్వామి, పెంటపాటి వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ, ఎస్ఐ

ట్రాఫిక్ నిబంధనలపై కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ వాహనదారులకు, పాదాచారులకు, వ్యాపారస్తులకు గురువారం కరపత్రాలు పంచారు. యానాం పోలీస్ శాఖ ట్రాఫిక్ ఎస్ఐ పువ్వుల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో సిఐ షణ్ముగం అధ్యక్షతన స్థానిక కె.జంక్షన్, పాత బస్టాండ్, న్యూ బస్టాండ్‌లో ప్రజలకు ప్రమాదాల నివారణపై సూచనలు చేశారు. రహదారి నిబంధనలు పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుళ్ల,క్రైమ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



నిరసన తెలుపుతున్న సిఐటియు సభ్యులు

బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - యానాం

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బిజెపి పార్లమెంటు సభ్యుడైన బ్రిజ్ భూషణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ క్రీడాకారులతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. జిఎంసి బాలయోగి స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద 25 రోజులుగా లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహిస్తున్న మహిళా రెజ్లర్ల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 39 కేసుల్లో నిందితునిగా ఉన్న బ్రిజ్ భూషణ్ సింగ్‌ను తక్షణం అన్ని అధికార రాజకీయ పదవుల నుండి తొలగించి, సుప్రీంకోర్టు లేదా హై కోర్టు న్యాయమూర్తిలతో సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల వాసు, రమేష్, యాదల శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, కె.సత్యనారాయణ, తిరుకోటి శ్రీనివాస్, గణేష్, సోమరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



క్షతగాత్రులను పరామర్శించిన ఎంఎల్ఎ అశోక్

క్షతగాత్రులకు ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - యానాం

తాళ్లరేవు బైపాస్ వద్ద ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ గురువారం పరామర్శించారు. డాక్టర్లను క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునే వరకు వైద్య సేవలు కొనసాగించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. అనంతరం క్షతగాత్రుల కుటుంబ సభ్యులతో అయన మాట్లాడారు. ఎవరూ అధైర్య పడవద్దని మీకు అండగా ఉంటానని, అందరూ కోలుకుంటారని భరోసానిచ్చారు.

యానాంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - యానాం

రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్థానిక యానాం టాక్సీ స్టాండ్ వద్ద గురువారం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోజుకొకరు చొప్పున మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సభ్యులను టాక్సీ స్టాండ్ యూనియన్ ప్రెసిడెంట్ కెవివి.సత్యనారాయణ సూచించారు. ఈ మేరకు కుంచే సత్యనారాయణ, ఇళ్ల వాసు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ పాల్గొని వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రేవు విష్ణు, మధు, సత్తిబాబు, కె.సత్యనారాయణ, తిరుకోటి శ్రీను, శ్రీను, శీలం సత్యనారాయణ పాల్గొన్నారు.

21న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 21న ఆదివారం అన్ని వ్యాధులకు సంబంధించి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని స్థానిక మహాత్మా గాంధీ బాయ్స్ హై స్కూల్లో ఏర్పాటు చేస్తున్నట్టు లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ ప్రెసిడెంట్ పులవర్తి శ్రీను ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు.

సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

జిల్లాలోనిఖరీఫ్ పంటకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ప్రాంతాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం అమలాపురం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న, ప్రస్తుతం జరుగుతున్న ఇరిగేషన్ పనులపై తదితర అంశాలపై అధికారుల తో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ తాగు నీటి ఎద్దడి లేకుండా అవసరమైన చోట త్రాగునీటిని ప్రత్యేక వాహనాలతో సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ పనులకు సంబంధించి సాధ్యమయ్యే ప్రాంతాలలో సాగునీటి కాలువల్లో పూడికతీత పనులు ఉపాధి హామీ పనుల తో అనుసంధానం చేసుకొని పూర్తి చేయాలన్నారు. ఖరీఫ్ కు సాగునీటిని విడుదల విషయం లో ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ అధికారులు సమన్వయంతో నిర్ణయం తీసుకోవాలన్నారు. జిల్లా లో షట్టర్లు, ఔట్ ఫాల్ స్లూయిజ్‌ల మరమ్మతు పనులు, కాలువ ల పూడిక తీత పనులకుసంబంధించి ప్రతిపాదనలు ఏమైన ఉంటే వెంటనే కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కె.సుబ్బయ్య (డ్రెయిన్లు), కాశీ విశ్వవేశ్వరరావు (హెడ్‌వర్క్స్), విజయ గోపాల్ (ఈస్టర్న్ డివిజన్) డి.రామ్‌గోపాల్ (సెంట్రల్ డివిజన్), డ్వామా పీడీ మధుసూధన్, ఎస్ఇ పంచాయతీ రాజ్ చంటి బాబు, సిపిఒ వెంకటేశ్వర్లు, ఎస్ఇ ఆర్‌డబ్ల్యూఎస్ కష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - అంబాజీపేట

మండలంలోని మాచవరం శివారు పోతాయిలంకలో గురువారం జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కొప్పిశెట్టి శ్రీనివాస్‌కు చెందిన తాటా కిల్లు కాలి బూడిదయ్యింది. ఈ అగ్నిప్రమాదంలో బాధితులు సర్వం కోల్పోయారు. శ్రీనివాస్ ఇంటి అటుకపై కొప్పిశెట్టి బాల వెంకట రమణకు చెందిన 15 వేల కురిడీ కొబ్బరి కాయ ప్రమాదంలో కాలిపోయాయి. అమలాపురం అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు. రూ.1.50 లక్షలు విలువ చేసే కొబ్బరి కాయలతో పాటు రూ.50 వేలు విలువ చేసే గహోపకార వస్తువులు కాలిబూడిదయ్యాయి. రూ.2లక్షలు ఆస్థి నష్టం సంభవించినట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు.



బాధితులకు బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

బాధితులకు నిత్యావసరాల పంపిణీ

ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబానికి ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బియ్యం, నిత్యవసరాలు పంపిణీ చేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్‌పర్సన్ దొమ్మేటి సత్యమోహన్,విత్తనాల శేఖర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం గడప..గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని మెర్లపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసు కుంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి వివరించారు.

సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ది

ఉప్పలగుప్తం వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ది చేకూరిందని మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని భీమనపల్లిలో గురువారం నిర్వహించారు. ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని వివరించారు.

ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సీతానగరం

అప్పుల బాధ తాళలేక ఈ నెల 13న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన బొబ్బిల్లంకకు చెందిన కాకర్ల త్రిమూర్తులు(40) బుధవారం మృతి చెందాడు. త్రిమూర్తులు హైదరాబాదులో రెండు రెస్టారెంట్లను నడుపుతున్నాడు. వీటి నిర్వహణ కోసం పలుచోట్ల అప్పులు చేశాడు. వీటిని తీర్చలేక స్వగ్రామమైన బొబ్బిలంకకు వచ్చాడు. ఈ నెల 13న తెల్లవారుజామును కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి కాకినాడ జిజిహెచ్‌కు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అగ్ని ప్రమాదంలో ఏడు పశువుల దహనం

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని చోడవరం గ్రామంలో గురువారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో ఆరు గేదెలు, ఒక మేక సజీవ దహనం అయ్యాయి గుర్తుతెలియని వ్యక్తులు పశువులపాకకి నిప్పు పెట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని రైతు మద్దిపాటి శ్రీనివాసరావు తెలిపారు. అగ్నిమాప సిబ్బంది మంటలు అర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. సుమారు 5 లక్షల వరకూ నష్టం వాటిల్లిందన్నారు.